వైభవంగా యాదగిరీశుడి కల్యాణోత్సవం

స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 11 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవ అత్యంత వైభవంగా జరిగింది. బుధవారం ఉదయం స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై ఊరేగించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నరసింహస్వామిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయం ముఖ మండపంలో ఉత్సవమూర్తుల పాదాల వద్ద 108 బంగారు పుష్పాలు ఉంచి అష్టోత్తర నామాలు పఠిస్తూ అర్చించారు. వెలుపలి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ప్రధానాలయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపారు. సాయంత్రం స్వామివారికి వెండి మొక్కు జోడుసేవ, దర్బార్‌సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. పాతగుట్టలో స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. సుమారు 5వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.11,40,270 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

ఇద్దరు ఆలయ అధికారులకు చార్జ్ మెమోలు జారీ

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 11 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిపాలన విభాగంలో పనిచేసే ఇద్దరు అధికారులకు చార్జ్ మెమోలు జారీ చేసినట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు. విరమణ పొందిన ఎట్టబోయిన రాములుకు రావాల్సిన బకాయిల విషయంలో సూపరింటెండెంట్ దాసోజు నరేశ్, సీనియర్ అసిస్టెంట్ సీతారామమూర్తి రూ.30వేలు లంచం తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయం తమ దృష్టికి రాగా వివరణ ఇవ్వాలని వారికి మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. వారి వివరణ అనంతరం శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికారవర్గాలు వెల్లడించాయి.

తొందరపాటుతో ఆత్మహత్యలకు పాల్పడవద్దు

● జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఎల్.యశోద

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి యశోద, సిబ్బంది

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 11 : విద్యార్థులు చదువులో ఫెయిల్ అయ్యామని తొందరపాటు నిర్ణయంతో ఆత్మహత్యలకు పాల్పడవద్దని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎల్.యశోద అన్నారు. ఆత్మహత్యల నివారణ వారోత్సవంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితం ఎంతో విలువైందన్నారు. చదువు ద్వారా భవిష్యత్ ఉందని, కానీ చదువు మాత్రమే భవిష్యత్ కాదని, జీవించడానికి అనేక మార్గాలు ఉన్నాయని తెలిపారు. వీటిపై పూర్తి అవగాహన చేసుకొని ధైర్యంతో ఉండాలని, భవిష్యత్‌పై ఆశలు ఉంచుకొని జీవితానికి లక్ష్యం ఏర్పరుచుకోవాలని సూచించారు. ప్రణాళికాబద్ధంగా చదివితే తప్పకుండా విజయం సాధించవచ్చన్నారు. పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించి యువత ముందుకు వెళ్లాలని సూచించారు. చిన్న విషయాలకు ఇంట్లో నుంచి పారిపోవడం, ఆత్మహత్యలు చేసుకోవడం వంటివి చేయరాదని, సమస్యలు ఉంటే అమ్మానాన్నలు, మిత్రులు, ఉపాధ్యాయులతో పంచుకొని ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్నా టోల్ ఫ్రీ నంబర్ 14416కు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు ఎం.సుమన్‌కళ్యాణ్, ప్రీతిస్వరూప్, ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, సిబ్బంది సాయిరెడ్డి, వసంత, ఇస్తారి, శివ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

● జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి

ఆలేరు రూరల్ : అంగన్‌వాడీలకు అవగాహన కల్పిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి

ఆలేరు రూరల్, సెప్టెంబర్ 11 : అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన అంగన్‌వాడీల సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీలు పాటలు, కథల ద్వారా ప్రీ స్కూల్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కేంద్రాల్లో ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు పరిశీలించి పాడైనవి ఉంటే తీసివేయాలన్నారు. బాలింతలు, పిల్లలకు వండిన ఆహారం కేంద్రంలోనే తినేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీఓ స్వరాజ్యం, సూపర్‌వైజర్లు ఉమారాణి, ఆండాలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి : సీడీపీఓ

గుండాల : గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ జ్యోత్స్న అన్నారు. పోషణ మాసం సందర్భంగా మండలంలోని బురుజుబావి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, తల్లులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రీ ప్రైమరీ విద్యను బలోపేతం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ యాక్‌పాషాబేగం, టీచర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

రూ.22.49కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలి

● జిల్లా మార్కెట్ శాఖ అధికారి సబిత

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా మార్కెట్ శాఖ అధికారి సబిత

చౌటుప్పల్, సెప్టెంబర్ 11 : ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా మార్కెట్ శాఖలు రూ.22.49 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా మార్కెట్ శాఖ అధికారి ఎ.సబిత అన్నారు. చౌటుప్పల్ మార్కెట్ కార్యాలయంలో భువనగిరి, ఆలేరు, చౌటుప్పల్, మోత్కూరు, వలిగొండ మార్కెట్ కార్యదర్శులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానకాలం పంటల కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలని, అందుకోసం సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. కొనుగోళ్లకు సంబంధించిన పరికరాలను త్వరగా సమకూర్చుకోవాలని సూచించారు. హమాలీలు రూ.2లక్షల ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో మార్కెట్ కార్యదర్శులు వి.రవీందర్‌రెడ్డి, పద్మజ, సుదర్శన్‌రావు, వెంకటలక్ష్మి, ఉమామహేశ్వర్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ నిర్మాణానికి భూ సర్వే

సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం సర్వే చేస్తున్న సర్వేయర్ కనకరావు

భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 11 : మండలంలోని వడపర్తి గ్రామంలో ఏర్పాటు చేయనున్న సబ్‌స్టేషన్ కోసం మండల సర్వేయర్ కనకరావు బుధవారం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని 129 సర్వే నెంబర్‌లో గల ఎకరం 17గుంటల భూమిని సర్వే చేశామన్నారు.

భూ ఆక్రమణకు సహకరించిన అధికారులను సస్పెండ్ చేయండి

● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ప్రభుత్వ భూమిని పరిశీలించి రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

మోటకొండూర్, సెప్టెంబర్ 11 : మండలంలోని సికిందర్‌నగర్ గ్రామ సమీపంలో సర్వే నెంబర్ 533/బీలో 4ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా ఫౌతీ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అందుకు సహకరించిన రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సికిందర్‌నగర్‌లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు, గ్రామస్తులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏండ్ల క్రితం గ్రామానికి చెందిన షేక్ ఖాసీంబీ తమ పట్టా భూమిని గ్రామస్తులకు ఇండ్లు నిర్మించుకునేందుకు ఇచ్చారన్నారు. ఆమె చనిపోవడంతో తాము ఖాసీం బీ వారసులమని షేక్ మలైకా బీ, పఠాన్ అష్జల్ బీ, పఠాన్ తాజ్, షేక్ మస్తాన్ తప్పుడు పత్రాలు సృష్టించి రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఆ భూమిలో గత ప్రభుత్వ హయాంలో కమ్యూనిటీ హాల్, పల్లె ప్రకృతి వనం, గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. ప్రభుత్వ భూమి అయినప్పటికీ పట్టించుకోకుండా పంచనామా చేసిన ఆర్ఐ, సర్వేయర్‌ను విధుల నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఫోన్‌లో కలెక్టర్‌ను కోరారు. అందుకు స్పందించిన కలెక్టర్ బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు తెలిపారు. నకిలీ ఫౌతీలు తయారు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏసీపీ రమేశ్‌కుమార్‌కు సూచించారు. గ్రామంలో వివాదాస్పదంగా ఉన్న సర్వే నెంబర్ 533/బీలో 8.7ఎకరాలు, 532లో రెండెకరాలు, 549లో 9 ఎకరాల భూమిని పట్టా మార్పిడి చేయకుండా నిలిపివేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తాసీల్దార్ శాంతిలాల్, సీఐ కొండల్‌రావు, ఎస్ఐ పాండు, సర్వేయర్ శివ, గ్రామస్తులు ఉన్నారు.

రుణమాఫీ కాని రైతుల నమోదు ప్రక్రియ పరిశీలన

రాజాపేట, సెప్టెంబర్ 11 : రేషన్ కార్డు లేక రుణమాఫీ వర్తించని రైతుల నమోదు ప్రక్రియను బుధవారం మండల కేంద్రంలో డీఏఓ గోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతుల కుటుంబాల నిర్ధారణ ప్రక్రియ కొనసాగుతుందని, రైతులు తమ వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం చల్లూరులో పంటల సాగు వివరాల నమోదును పరిశీలించారు. ఆయన వెంట ఏఓ అపర్ణ, ఏఈఓలు అంజయ్య, ప్రణీత, కవిత, వినీత, రైతులు ఉన్నారు.

రైతుల దరఖాస్తుల స్వీకరణ

చౌటుప్పల్, సెప్టెంబర్ 11 : రుణమాఫీ జాబితాలో పేరు ఉండి రేషన్ కార్డులేని మున్సిపాలిటీ రెవెన్యూ పరిధిలోని రైతుల కుటుంబ సభ్యుల దరఖాస్తులను వ్యవసాయ కార్యాలయంలో బుధవారం స్వీకరించారు. ఈ సందర్భంగా రైతుల కుటుంబ సభ్యుల ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేశారు. కార్యక్రమంలో ఏఓ ముత్యాల నాగరాజు, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

గణేశ్ శోభాయాత్రలో డీజేలు పెడితే బైండోవర్ కేసులు : సీఐ

చౌటుప్పల్, సెప్టెంబర్ 11 : గణేశ్ శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదని, ఒకవేళ ఏర్పాటు చేస్తే నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదవుతాయని సీఐ మన్మథకుమార్ అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ డీజేలు పెడ్తే యజమానులపై చర్యలు తప్పవని, డీజే బాక్స్‌లను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు. వినాయక కమిటీలు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర నిర్వహించుకోవాలని, నిమజ్జన సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని నిర్వాహకులకు సూచించారు.

నిరుపేద కుటుంబానికి సాయం

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 11 : మండల కేంద్రానికి చెందిన పులమోని గాలయ్య ఇటీవల మృతిచెందాడు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ సమకూర్చిన బియ్యం, నిత్యావసర సరుకులను బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ భిక్షం మంగళవారం ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వడ్డేపల్లి రాములు, ఎడ్ల సత్తయ్య, ఉప్పల శ్రీను, బుగ్గరాములు, సతీశ్‌కుమార్, ఉష, లింగసామి పాల్గొన్నారు.

చేనేత నాయకుల ఇంటింటా ఎన్నికల ప్రచారం

నేతన్నలను ఓటు అభ్యర్థిస్తున్న అభ్యర్థులు

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 11 : పట్టణంలో పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నది. పోటీ చేసే అభ్యర్థులు మంగళవారం ఇంటింటికీ వెళ్లి చేనేత కార్మికులకు తమ గుర్తును చూపించి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు అంకం పాండు, అమృతం బాలరాజు, నర్సింహ, నీలమ్మ, రమేశ్, హేమలత పాల్గొన్నారు.

జిల్లా సదస్సును విజయవంతం చేయాలి : సీపీఎం

చౌటుప్పల్, సెప్టెంబర్ 11 : మూసీ ప్రక్షాళన, గోదావరి, కృష్ణా జలాల సాధన, భూ నిర్వాసితులకు నష్టపరిహారం కోసం ఈ నెల 13న భూదాన్ పోచంపల్లిలో నిర్వహించే జిల్లా స్థాయి సదస్సును విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకుడు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. నాయకులు బండారు నర్సింహ, ఆకుల ధర్మయ్య, అంజిరెడ్డి, డి.బుచ్చిరెడ్డి, జక్కిడి రమణారెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

బునాదిగాని చెరువును మినీ రిజర్వాయర్‌గా మార్చాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

బీబీనగర్ : మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

వలిగొండ, సెప్టెంబర్ 11 : బునాదిగాని చెరువును మినీ రిజర్వాయర్‌గా మార్చి గోదావరి జలాలతో నింపి దిగువ గ్రామాల రైతులకు సాగునీరందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పహిల్వాన్‌పూర్ గ్రామ పరిధిలోని బునాదిగాని చెరువును బుధవారం పరిశీలించి మాట్లాడారు. ఎగువ నుంచి వెళ్తున్న కాళేశ్వరం కాల్వకు తూములు ఏర్పాటు చేసి బునాదిగాని కాల్వలోకి గోదావరి జలాలను మళ్లించి అడ్డగూడూరు మండలంలోని ధర్మారం గ్రామం వరకు సాగునీరు అందించడానికి అవకాశం ఉందన్నారు. ఇందుకోసం కాల్వను ఎగువ ప్రాంతంలో వెడల్పు చేసి తక్షణమే బునాదిగాని చెరువును నింపాలని డిమాండ్ చేశారు.

కాల్వను పూర్తి చేయకుంటే ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాలను ముట్టడిస్తాం

బీబీనగర్ : బునాదిగాని కాల్వను పూర్తి చేయకుంటే స్థానిక ఎమ్మెల్యేల క్యాంప్ కార్యాలయాలను ముట్టడిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. మూసీ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీబీనగర్, రావిపహాడ్, మగ్దుంపల్లి, రావిపహాడ్ తండాలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బునాదిగాని కాల్వ పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన పాలకులు 18ఏండ్లుగా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కార్యక్రమాల్లో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, నాయకులు మాటూరి బాలరాజు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం, పాండు, స్వామి, యాదగిరి, వెంకటేశ్, శ్రీనివాస్, భిక్షపతి, జంగయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

వినోబాభావే ఆశయ సాధనకు కృషి చేయాలి

● గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి

వినోబాభావే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 11 : ఆచార్య వినోబాభావే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర అధ్యక్షుడు గున్న రాజేందర్ రెడ్డి అన్నారు. వినోబా సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం వినోబాభావే 129వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి నివాళులర్పించి మాట్లాడారు. వినోబా భావే 18 రాష్ట్రాల్లో 80వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి 44లక్షల ఎకరాల భూమిని సేకరించారని, ఆ భూమిని కన్నతల్లి మాదిరిగా పవిత్రంగా చూడాలని అన్నారని తెలిపారు. తెలంగాణలో 60వేలు, ఆంధ్ర రాష్ట్రంలో 40వేల పేద కుటుంబాలకు లక్ష ఎకరాల భూమిని పంచారన్నారు. భూదాన్ భూములను పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రజలందరిపైనా ఉన్నదని పేర్కొన్నారు. వినోబా భావే స్ఫూర్తి యువతకు ఆదర్శప్రాయం కావాలని కోరారు. చెరువుల పరిరక్షణకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సీత శ్రీరాములు, కొయ్యడ నర్సింహ, ఏలె భిక్షపతి, గునిగంటి మల్లేశ్‌గౌడ్, చిన్ననర్సింహ, అంజమ్మ, మురళి పాల్గొన్నారు.

సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తిదాయకం : సీపీఐ

బండ్రు నరసింహులు స్తూపానికి నివాళి అర్పిస్తున్న గోద శ్రీరాములు, నాయకులు

ఆలేరు టౌన్, సెప్టెంబర్ 11 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తిదాయకమని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. సాయుధ పోరాట 76వ వార్షోత్సవాల సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ సమీపంలో పోరాటయోధులు కట్కూరి రామచంద్రారెడ్డి, సుశీలాదేవి విగ్రహాల వద్ద బుధవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం జరిగిన పోరాటంలో వందల మంది అమరులయ్యారన్నారు. వారి పోరాట స్ఫూర్తి, త్యాగాలను పాఠ్యపుస్తకాల్లో ముద్రించాలని ప్రభుత్వాన్ని కోరారు. పోరాటయోధుల విగ్రహాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్, నాయకులు కళ్యాణ్, కృష్ణ, జంగమ్మ, జానమ్మ, సత్తయ్య, భాగ్యమ్మ, పరశురాములు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి : చైర్మన్

చంద్రయ్యను సన్మానిస్తున్న చైర్మన్, పాలకవర్గ సభ్యులు

చౌటుప్పల్, సెప్టెంబర్ 11 : పీఏసీఎస్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం సొసైటీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. రైతు శిక్షణ కేంద్రం భవన నిర్మాణానికి తీర్మానం చేశారు. అనంతరం సంఘంలో సబ్ స్టాప్‌గా పనిచేసి విరమణ పొందిన వై.చంద్రయ్యను సన్మానించారు. ఆయనకు రూ.7.66లక్షల బెన్‌ఫిట్ చెక్కును అందజేశారు. సమావేశంలో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, డైరెక్టర్లు దూర్క కృష్ణ, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, దుబ్బాక శశిధర్‌రెడ్డి, పాసుగోతు సూర, దౌడి బాలరాజు, సీఈఓ వై.రమేశ్ పాల్గొన్నారు.

కేంద్రం తెచ్చిన క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలి : ఐఎఫ్‌టీయూ

సమావేశంలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్

ఆలేరు టౌన్, సెప్టెంబర్ 11 : కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లు, మూడు క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేసి రూ.26వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30న ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఇక్కిరి కుమార్, ఆలేటి వెంకటేశ్, గుండె కుమార్, మైల నాగరాజు, గంగాధరి మల్లేశ్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

మోత్కూరు, సెప్టెంబర్ 11 : విద్యారంగం అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపికను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. యువత గంజాయి, గుట్కా వంటి వ్యసనాలకు అలవాటు పడకుండా పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులతో అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, రెడ్ క్రాస్ చైర్మన్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, బీసీ సంఘం నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, గడ్డం నర్సింహ పాల్గొన్నారు.

పరశురాములు కుటుంబానికి పరామర్శ

పరశురాములు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆలేరు రూరల్, సెప్టెంబర్ 11 : మండలంలోని గుండ్లగూడెం గ్రామానికి చెందిన చెక్కిల్ల పరశురాములు ఇటీవల మృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి బుధవారం వేర్వేరుగా పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన అదే గ్రామానికి చెందిన యూత్ నాయకుడు బింగి నరేశ్‌ను పరామర్శించి మనోధైర్యం నింపారు. వారి వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, గంపల విజయ్‌కుమార్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య పరామర్శ

శశిప్రీతమ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్

ఆలేరు టౌన్, సెప్టెంబర్ 11 : పట్టణంలో ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ బుధవారం పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్, నాయకులు పత్తి వెంకటేశ్, మధు, సంపత్, అంజన్, చిన్న ఉప్పలయ్య, పెద్ద ఉప్పలయ్య, రమణారెడ్డి, భరత్, గోరె మియా, ఫయాజ్, సత్తయ్య గౌడ్, జమాల్, మహేశ్‌గౌడ్, హరికృష్ణ, వినయ్ ఉన్నారు.

పీహెచ్‌సీ స